తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ గురువారం 04 - 06 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 3

## తెలంగాణను అస్థిరపర్చాలని చూస్తే..

# పవన్ కల్యాణ్‌ను తన్ని తరిమేస్తాం

## టీపీసీసీ నాయకుడు పర్రెపాటి యుగంధర్



- ఏపీలా తెలంగాణలో కులాలు, ప్రాంతాలతో అరాచకం సృష్టించేందుకు కుట్ర
- పవన్‌తో కలిసి తెలంగాణపై కుట్రలకు తెరలేపిన బీజేపీ
- పవన్‌కు చిత్తశుద్ధి ఉంటే రాజధాని లేని ఏపీని డెవలప్‌మెంట్ చేయాలి
- తెలంగాణ మా అయ్యల జాగీరే
- రాద్ధాంతం చేస్తే వీపులు పగలకొడతాం

**ప్రజావారధి/మోత్కూరు**

బీజేపీ ఆడుతున్న గేమ్‌లో బఫూన్ వేషం వేసుకున్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన నాయకుడు పవన్ కల్యాణ్ ఏపీలో కులతత్వ, ఫ్యాక్షన్ రాజకీయాలతో ప్రజల మధ్య చిచ్చుపెట్టినట్టుగా అదే రాజకీయాన్ని తెలంగాణపై రుద్ది తెలంగాణను అస్థిరపర్చాలని చూస్తే.. పవన్‌కల్యా ణ్‌ను తన్నీ తరిమేస్తామని టీపీసీసీ నాయకుడు పర్రెపాటి యుగంధర్ హెచ్చరించారు. బుధవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపీ, తెలంగాణ విడిపోయి 14 ఏళ్లుగా రెండు రాష్ట్రాల ప్రజలు కలిసిమెలిసి ఉన్నారని, బీజేపీ గుడ్లపై పొదిగిన పవన్‌కల్యాణ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని అవహేళన చేయడం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్‌తో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. తెలంగాణ రాష్ట్రం మీ అయ్య జాగీరా అని మాట్లాడుతున్న పవన్ కల్యాణ్ తెలంగాణ ముమ్మాటికీ మా తాతల, అయ్యల జాగీరే అని, నైజాం నవాబుతో పోరాటం చేసి తుపాకీ తూటాలకు గుండెలను అడ్డుపెట్టి సాధించిన తెలంగాణ మా అయ్యల జాగీరే అని, మా జాగల అరాచకం చేయడానికి, తెలంగాణ ఏర్పాటును ప్రశ్నించడానికి నీవెవరని ప్రశ్నించారు. ప్రెస్‌మీట్‌లో ఆరుసార్లు అమిత్‌షా పేరు తల్చుకున్న పవన్ కల్యాణ్ బీజేపీ కార్యకర్తనా లేక జనసేన నాయకుడా అన్నది జనసేన కార్యకర్తలకు చెప్పాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పవన్ కల్యాణ్ తప్పుపడుతున్నారని, పార్లమెంట్‌లో ఆనాడు బిల్లుకు మద్దతు నిచ్చిన బీజేపీ ప్రతిపక్ష నేత సుష్మాస్వరాజ్‌ను కూడా తప్పు పట్టినట్టేనని, దానిపై బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదన్నారు. బీజేపీ రెండు నాల్కల ధోరణీ అవలంభిస్తుందని, ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అని మాట్లాడిన బీజేపీ ఆనాడే తెలంగాణ ఇచ్చి ఉంటే వందల మంది తెలంగాణ బిడ్డలు చనిపోయేవారు కాదని, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు, రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పవన్ మాట్లాడింది తప్పు అనకుండా కాంగ్రెస్‌పైనే రాళ్లు వేయాలని చూడటం సిగ్గుచేటన్నారు. బీజేపీ, పవన్ కుల, ప్రాంత రాజకీయాలతో తెలంగాణలో చిచ్చుపెట్టి ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేయాలని, తెలంగాణ ప్రజలు, మేధావులు గుర్తించి మేల్కోకపోతే తెలంగాణ మరో యూపీ, బీహార్‌లా తయారవుతుందన్నారు. తెలంగాణలో తిరుగుతాం.. ప్రశ్నిస్తామంటున్న పవన్ కల్యాణ్ 12 ఏళ్లుగా రాజధాని, సరైన అసెంబ్లీ, ప్రభుత్వ భవనాలు లేని ఏపీని డిప్యూటీ సీఎంగా బాగు చేసుకుంటే అక్కడి ప్రజలు బాగుపడ తారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను అభివృద్ధి వైపు తీసుకెళుతున్నారని, అధికార, ప్రతిపక్ష రాజకీయాలు ఉన్నా తెలంగాణ బిడ్డలుగా జీవిస్తున్నామని, బఫూన్ వేషాలతో వచ్చి తెలంగాణలో అరాచకాలు సృష్టిస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే చంద్రబాబును తన్ని తరిమేశారని, పవన్ కల్యాణ్ కూడా జాగ్రత్తగా మాట్లాడకపోతే అదే గతి పడుతుందని, రాజకీయం చేసుకోవాలని, రాద్ధాంతం చేయవద్దన్నారు. వాడెవడో వచ్చి తెలంగాణపై జులుం చేస్తుంటే తెలంగాణ బిడ్డలుగా వాడి వెనక ఉంటామంటే తెలంగాణ ప్రజలు మీ వీపులు పగలకొట్టడం ఖాయమన్నారు. మోత్కూరు 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్నగౌడ్, నాయకుడు మెంట నగేష్ ఆయన వెంట ఉన్నారు.

తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
గురువారం


# పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- తెలంగాణలో ఆంధ్ర రాజకీయాలను సహించం
- బీజేపీ, పవన్ కుట్రలను తెలంగాణలో సాగనివ్వం



## మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్

ప్రజావారధి/మోత్కూరు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాథ్ డిమాండ్ చేశారు. మోత్కూరులో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఏకోశాన జీర్ణించుకోలేని పవన్‌కల్యాణ్ తన అక్కసు వెళ్లగక్కారని, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున తెలంగాణలో ప్రెస్‌మీట్ పెట్టి మీ అయ్య జాగీరా అని ప్రశ్నిస్తున్నాడని, ముమ్మాటికీ తెలంగాణ మా అయ్యల జాగీరేనన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి తెలంగాణ ఎలా ఏర్పాటు చేస్తారని అంటున్న పవన్ కల్యాణ్ తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీయడమేనని, తెలంగాణ ఏర్పాటును ప్రశ్నిస్తున్న ఆయనకు తెలంగాణలో ఉండే, తిరిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. అప్పట్లో ఏ దిక్కు లేక బతుకు దెరువు కోసం హైదరాబాద్ వచ్చి బతికారని, తెలంగాణ వనరులను చెరబట్టారని, ఉమ్మడి ఏపీలో తెలంగాణకు జరిగిన అన్యాయం అంతా ఇంతా కాదన్నారు. వందల మంది అమరుల బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ చరిత్ర తెలియకుండా నోటికొచ్చినట్టు వాగితే నాలుక కోస్తామని హెచ్చరించారు. బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిన పవన్‌కల్యాణ్ తెలంగాణలో బీజేపీ కుట్రలను అమలు చేస్తున్నాడని, కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఏపీలో అధికారంలోకి వచ్చినట్టుగా తెలంగాణలో కూడా ఆ తరహా రాజకీయం చేయాలని చూస్తే తెలంగాణ ప్రజలు సహించరని హెచ్చరించారు. పవన్‌కల్యాణ్‌ను ముందరపెట్టి రాజకీయం చేయాలని చూస్తున్న బీజేపీకి ప్రజలు తగిన బుద్ది చెప్పడం ఖాయమన్నారు. ఏపీ డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ 12 ఏళ్లుగా రాజధాని లేని ఏపీని బాగు చేసుకుంటే మంచిదన్నారు.

# హరీష్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం



ప్రజావారధి/మోత్కూరు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు, బుజిలాపురం గ్రామ ఆర్ఎంపీ డాక్టర్ కోక భిక్షం బుధవారం పేదలకు అన్నదానం చేశారు. నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు దేవస్థానం ఆవరణలో వంద మంది నిరుపేదలకు ఆయన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోకా బీఆర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కోక రేణుక, మురళి, ప్రవీణ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ నూతన కమిషనర్‌కు సన్మానం

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గొలుకొండ నర్సయ్యను బుధవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కొండ సోమల్లు, మున్సిపల్ కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, రాంపాక నాగయ్య, జిల్లా నాయకులు దాసరి



తిరుమలేష్, మలిపెద్ది మల్లారెడ్డి, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, చేతరాశి వెంకన్న, పొన్నెబోయిన మత్స్యగిరి, దాసరి ఎలేంధర్ తదితరులు పాల్గొన్నారు.